25
Ac 3796
437

ఓమ్

# మాలశుద్ధి.

గ్రంథకర్త

జాలా రంగస్వామి.

రాజమహేంద్రిపురమున

శ్రీఆంజనేయ ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1930

Ac 3796 పద/437

# పీఠిక.

మాలశుద్ధి, అను పేరుతో వ్రాసిన యీ కీర్తనలు నా ఆదిమాంధ్ర సోదరులకు, సోదరీమణులకు, అర్పించు కొంటున్నాను. ఇందులో నా విన్నపములను తమరు శ్రద్ధతో ఆలించండి. మన దౌర్బల్యమే మన బానిసత్వానికి ముఖ్య కారణమని మీరు కూడా నమ్మినట్లయితే, కాలయాపన చేయకుండ మన పరిశుద్ధ జీవనానికి సహాయపడే పద్ధతుల నవలంబించండి. పల్లె పల్లెకు బోయి మనవాళ్ళందరికి బోధించడమే మన ముఖ్యవిధి అనుకొని, సంఘవిముక్తికై పాటు పడదాము. ఇదే నా వినయపూర్వక ప్రార్థన.

ప్రపంచములో అనేక జాతులు, సంఘాలు, స్వేచ్ఛ కొరకు పరితపించి గౌరవంగా బ్రతుకుతూ వుండడం మనం చూడడం లేదా? ఆత్మగౌరవం కావాలంటే మనం కూడా దానికోసం నిజంగా పరితపించాలి. మనలో నుండే దుర్గుణాల నన్నిటిని నాశనం చేయాలి. కండ్లు తెరచి మనమూ భగవంతుని బిడ్డలమే అని గుర్తించాలి. అప్పుడు మనకి నిజమైన బలం, ధర్మబలం వస్తుంది. దానికడ్డు నిలవకలిగే దెవరు? నిరంకు

శత్వం తలవంచుకుంటుంది. మనబానిసత్వం బాసిపోతుంది. ఇదేకదాముక్తి?

అడుగునబడి, బానిసలమైన మనజాతిని నిలబెట్టి మనలనుశాంతిశూరులుగా చేయమని, మనచేత యీదృఢ ప్రతిజ్ఞను చేయించమని, దీనహృదయాలతో దినదినం దేవునిప్రార్థిస్తూ కార్యరంగంలోనికి దిగుదాము. రండి!

రాజమండ్రి }
కంబాల్ పేట } ఇట్లు విన్నవించు విధేయుడు,
బాలా రంగ స్వామి.



౧ మేలు కొలుపు.

మేలుకొనుమీ ఆదిమాంధ్రుడ | మేలుకో మహానాటివాడ | మేలుకో వాల్మీకి వంశపు వీరపుత్రుండా ॥మేలుకో॥

అన్నిజాతులకెల్లముందర| అడుగువేసెను కాలమిదిరా అంధకారమునందు బడి నిదురంది కుండకురా ॥మే॥

దండిగను కష్టముల బెట్టిన | నందబాయని కులము మనదిర | నిండుధైర్యముగనుము వేగమెలెమ్మలే లెమ్ము ॥మే॥

శాంతిశూరుల రొంచు రండని | సాటివారెలుగెత్తి బిల్చిరి | ఇంచుకైనను నిదురజెందక సాగిపోదమురా ॥మే॥

అంటుముట్టు లేనిఆది | మాంధ్రులనియెడి అరవుల విగో | ముట్టరాదను మూఢతనుమటు మాయజేయుమురా ॥మే॥

దూరదూరము దరిమినను| దుఃఖంబునొందకధర్మమార్గము|దప్పకుండెడి సంఘమని యెలుగెత్తిపల్కుమురా ॥మే॥

సృష్టిబుట్టినతోడ బుట్టియు । సుందరంబగు సౌఖ్య
మొందియు । సలుపరా నటువంటి పనులలో । జిక్కి చెడి
తివిరా ॥మే॥

పెక్కు బాధలతోడబంది । ఖానలంబడి యుండినను
నిల । దిక్కుమాలిన వారమని।దిగులొందవలదికనూ ॥మే॥

పశువులవలె హింసించినను కసి।బూనకనుమసలటి
వారము । దశలబొందెదికాలముందికతరలివేగమెరా ॥మే॥

ఎండవానలకోర్చి ఆకలి । దప్పికలవిడనాడికష్టము
జేసి "తెలుపను" ♦ గుణములోబడి తెరలకుంటివిరా ॥మే॥

ధనము ధాన్యములేక యున్నను । ధర్మమార్గము
దప్పకుండను ధన్యులౌటకు మార్గమిదిగోరమ్మ రారమ్మా
॥మే॥

అదిగో తెల్లగితెల్లవారెను । అనుగుసుందర
వేయుమింకను । దుర్గుణంబుల ద్రోసిదేవు నిధ్యానమొన
రించు ॥మే॥

♦ తెలుపు అనగా కల్లు.



(మాయమర్మము దెలుసుకోండోయి నరులార మంచిగురు
నాశ్రయించండి)

మానుకోండీ మేలుకొండోయి జనులార । మాం
సంబుకల్లు మానండి। పొగాకుపొగచుట్ట కల్లుసారాయిలు ।
పందులుమన్నలు పశులుకోడెలు । చచ్చిపోయిన గొడ్లనిక
తినుటమానండి । మాంసతోరణములు మనయిండ్లకొద్దం
డి । జలచరాదుల జీవముల దీయవద్దండి । అంటరాదనిమ
నల నణగదొక్కినారు । ఇట్టినీచులమయి ఎన్నాళ్లు బ్రతి
కెదము। ఇకనైన మేలుకొని ధర్మమును తెలియండి ॥మా॥

మనవంశకర్తలను గనరోయిజనులార।మానవంతుల
మొరవినండి॥ మనకున్న చెడువాడుకలు మానకుందురు ।
మూసైడు పొగచుట్ట మానుకొనకుందురు।పండ్లక్రిందనుపొడు
పొగాకు తిందురు । చెవిసందు పొగచుట్ట చేర్చుకొనియుం
దురు । తలలోనుచుట్టతుంపులు దాచుకొందురు । మొల
తాళ్ళసందులో మహాగొప్ప చుట్టంటారు । తప్పంటెతన్ను
టకు త్వరితముగ వస్తారు ॥మా॥

అసలు మనదేశమిదిరండో యిజనులార। ఐకమత్యమె
గోరుకొండీ॥ అందరముఅన్నదమ్ములమె యనుచున్నారు ।
జాతిభేదము లేనుజాగువద్దన్నారు । మేలుకొమ్మని మేనుతట్టు
చునుయున్నారు । రండిరండని రెక్కలాగుచునుయున్నారు।
బానిసత్వమె వేగఁరిమార్చ మంటారు । దేశానికిమీరు
దాతలనియంటారు । దేశభృత్యులు మిమ్ము జెలుసుకొమ్మం
టారు । మీ బాలురకువిద్య మప్పించమంటారు । మర్యాద
నేర్చుకొని మెలగమనియంటారు । మీపూర్వులవలె మీ
ముండమంటారు । వారిమర్యాదలు వీడవలదంటారు ।
కూటమైసంఘములు కల్పించమంటారు । కూడిమీదోవ
ములు కడకుదీమంటారు ॥మా॥

దోషములు తొలగనీయుండోయి జనులార । దిద్దు
కొని హక్కుగోరండి । పెండలాడె పనిచక్క పెట్టొస్తారు ।
వస్తూనెఆన్నమ్ము వడ్డించమంటారు । కాళ్లువళ్లెల్లను కడుగు
కొనకుందురు । తిండితినుటకుముందు దైవమునుదలపరు ।
చుట్టనోటిలోబెట్టి చురుకుగావస్తారు । పదిమందిలో పొగ



బండివలె విడిచేరు । ఎండ్లక్రిందను చుట్ట నములుచును
త్రిమింగేరు । ఎప్పుడొంటికి నీళ్ళుపోసుకొని ఎరుగరు। ఏడాది
కొక్కమారే స్నానమంటారు । ఇంతవెడ్డిబ్రతుకు ఎన్నాళ్లు
బ్రతికేరు । ఇకనైన మేలుకొని ఇట్టిపనిమానండి ॥మా॥

చెడ్డపనులు మానుకొండమ్మ స్త్రీలలార । సర్వహ
క్కులు గోరుకొండి। వీరపుత్రికలు మనవంశమందున్నారు।
వారెల్లరు మనకు వేల్పులై యున్నారు । దైవభక్తిని మన
ము విడువవలదన్నారు । నీతిజాతి మీరు విడుచుకొని యు
న్నారు । నీతినిలుకడంటె మాకెందుకంటారు । బిడ్డలను
కనగానె పరువువిడిచేస్తారు । పెద్దదానిని నాకు పరువెందు
కంటారు। పతిభక్తినెల్లను పారదోలేస్తారు ।కన్నవాళ్ళందరకు
పాడుపేర్లెడతారు । మాలిదని, మల్లిదని, దాలిదని, పోలి
దని, పాటిదని, కడిమిదని, పోతిదని, జమ్మిదని, నూకిదని,
సెరబ్బదని, చెంచిదని, పెంటిదని, అతినీచమైనట్టి ఆపేర్ల
నెప్పుడు । ఇతరులందరితోను ఈలాగె చెప్పెదురు ॥మా॥

మడ్డితనములు మానుకోండోయి స్త్రీలార । మూ
ఢతను విడిచి మేల్కొండి । చిప్పతో గూడెట్టి చేతనిడుకుం
టారు । వాకిటకు వస్తారు వచ్చినిలుచుంటారు । అరచేతిలో
బెట్టి ఆరగిస్తుంటారు।ఇరుగమ్మ పొరుగమ్మ ఏమికూరలటారు।
మాంసమంటె మచ్చుచూస్తా వెయిమంటారు । ముక్కలే
కుంటేను ముద్దదిగదంటారు। పండ్లక్రిందకు పెద్దముడుసుంగ్ర
లంటారు ॥ పాటంత కూరకే పెట్టవలెనంటారు ॥ ఎంతైన
చాలదని విసుగుకొని తిడతారు ।ఆఎంగిలికుండ లిల్లెల్ల పెడ
తారు॥ ఈహైన్యములచేత ఇల్లిడిచిపెడతారు । ఇంటినంటి
శుభ్ర మెరుగకను యుంటారు । ఇంత నీచపుబ్రతుకు ఏన్నా
ళ్ళుబ్రతికేరు ॥మా॥

నీతిజాతినిలుపలేరా స్త్రీలార। నీచకార్యము లణచ
లేరా । రహదారులందరవ్వంతసిగ్గులేదా । రవిక, కొడవలి
భుజముమీదెడతారు । మూరెడుపొగచుట్ట నోటిలో పెడ
తారు । రెండుచెప్పలు నెత్తిమీదెట్టుకుంటారు। నడివీధిలో
చీర నడుస్తుకడతారు । తోవలో బండబూతులె । తిడుతు



వెడతారు పొలముకాపులతోను పంతములుచేస్తారు । ఆ
పొలముకాపులే మిమ్మిమ్మేసుకొస్తారు । జుట్టుమరి మెలివేసి
బాడించికొడతారు । ఈరోజునుండి మాపొలము విడుమం
టారు । మీనోళ్లుమూసికొని మీరూరుకుంటారు । ఇట్టి
నీచపుబ్రతుకు ఎన్నాళ్లుబ్రతికేరు । యికనైన నేత్రములు
విప్పి మానుకోనుడి ॥మా॥

ఎదుటివారలు నవ్వినారోయి స్త్రీలార । నీచకా
ర్యము లివన్నారు । ఈతరుప్పంటి తల విరబోసుకుంటారు
బారెడుపొగచుట్ట బారేసుకుంటారు । పెదవ్రసంమునవా
ల్లు పొరలుచునుయుందురు ।తలదువ్వుకొనుటయె యేనాడు
ఎరుగరు । తాటిబెంకలబోలె తలలెల్ల యుందురు । మేను
రాక్షసిరూప మెత్తుకొనియుందురు। పొద్దెల్ల బండబూతులె
బోధచేయుదురు । పొద్దుకుంకేసరికి కల్లుకేబోదురు। ఇంటి
పాచితుక్కు ఇంటికెగదోస్తురు । వాకిటను పెంటెల్ల దిబ్బ
వలె పెడుదురు । పాడైన గుడిసెవలె ఇల్లెల్లపెడుదురు। పాచి
మొగమేసుకొని వంటొండి పెడుదురు । వంటచేయుటను

చుట్ట ఒక్కడమ్మేస్తురు । స్నానంబు ఎప్పుడు చేయడంఎరు
గరు । స్నానంబు చేయమంటె చీకాకులంటారు । మైలగుడ్డ్లు
పదిరోజులేకడతారు । కల్లుకులేనప్పుడు కండ్లెర్రిచేస్తారు ।
పదిమంది పెద్దలలో పొగచుట్టవేస్తారు । ఇగుప్రేసా
యంటె పైబడి తిడతారు ॥మా॥

పాడుకల్లుమరచి పొండోయి స్త్రీలార । పిల్లజెల్లల
మాడ్చకండో । తప్పతాగి దెబ్బలాటాడివస్తారు । ఇంటి
పిల్లలనెల్ల అప్పుడెకొడతారు । మగనితో పోరాడి వేరుగ
టనంటారు । పేటలో నందరితో పోరాడుచుంటారు । కూ
డొండమంటెను కల్లుదెమ్మంటారు । అవేశనందరిని పస్తుపడ
వేస్తారు । ఇల్లెల్ల వాంతులతో పీరంగమేస్తారు । మొల
పంచిమొగగట్టి మీసాలు సవరించి । పైనున్న వలివాటు
మొలచుట్టుతాజుట్టి । ఒళ్లెల్ల వెదజల్లి తొడమీద చెయి
వేసి । పోయివారితో కుస్తీపట్టుమని యంటారు । తాగిగు
బోతని తరలిపోమెవారలగాంచి । వందరూపాయలె పందె
మనియంటారు । రాళ్ళురప్పలతోను యుద్ధమేచేస్తారు । ఇక
మంచిబుద్ధినీపతికి నేర్పించుకొని ॥మా॥



మిముజూచి దూరమున్నారో స్త్రీలార । మీపనులె
నీచమున్నారో॥ ఇల్లలుకుటకు మహాబద్ధకమెయంటారు ।
నెత్తిమీదకుప్రొద్దు ఎక్కేకలేస్తారు । నోటిలో పుడకెట్టి
సిల్లిపోయిమీదెట్టి । ఎసరుకాగినపిదప వార్చివడ్డిస్తారు ।
అంతవరకును పుడక నములుచునేయుందురు । పుడకనము
లుచు ఉమ్మి పొయ్యిలోవేస్తారు । మొగముకడిగి అన్నం
వడ్డించుచుంటారు । తింటూనే నట్టింట తుపుక్కుమా
స్తారు । ఆచేతనే కూర వడ్డించుకుంటారు । ఆచేయి వం
టలో అట్టెబెట్టుతారు । అంతలోచీదుకొని గుడ్డకేరాస్తారు
చెయికడిగి వెంటనేచుట్ట బారేస్తారు । చుట్టకాల్చి పొగ
చప్పి చప్పున మ్రింగి । దమ్ముతీరినవెనుక నలుగురును గూ
డేరు । కూడి కల్లుముంత లెగరేయుచుండేరు । ఇట్టినీచపు
బ్రతుకు ఎన్నాళ్ళుబ్రతికేరు । ఇకనైన మేలుకొని కల్లు
మీరు । ఈనీచములవలనె వెలుపలను యున్నారు ॥మా॥

ఇంకచెడుబుద్ధి మానండోయి జనులార । మాను
కొని హక్కుగోరండి॥ మీతోటిపాటు ఇంటిల్లాల్ని చంపె

దరు । మీబుద్ధులెల్లను నేర్పుచునుండుదురు । కూలినాలి
చేసి కల్లుకే పెట్టుదురు । కూడులేకను కష్టమొందలేకుం
దురు । కూడొండకుండిన భార్యకొట్టుదురు । కొంపతన
ఖాకిచ్చి నీడలేకుందురు । పంచలందున వండుటకు ఇష్ట
ముందురు । పదిమందిలో మీరు పరువువిడిచేస్తారు । పరు
వుమర్యాదను పోదోలుకుందురు । పొలమున్న తనఖాల
కిచ్చుకొందురు। పదుగురిలో బ్రతికి చెడిపోతిమని యందురు।
ఇట్టినీచపు పనులు మానుకొనకుందురు । మానుకొని
హక్కులను గోరుకొనకుందురు ॥మా॥

అంటనికి అవసరము యీకోయిజనులార । ఆది
హైందవుల మనరండి । బానిసత్వము మీరుబాపుకోవా
లండి । పదిమందిలో । మీరు పరువుగా యుండండి।అంటు
మానండని అందరుకోరండి। అస్పృశ్యులని మనలనెంచవద్ద
నరండి । మీప్రక్కనను మమ్ము మెసలనిమ్మనరండి। మీవలె
మమ్ము సృష్టించినాడనరండి । మాలమాలను మాటమ్మ
చిపొమ్మనరండి । కల్లుమాంసము మానుకుంటిమని చెప్పం
డి । చెప్పి మీమనసుతో శపథములుచేయుండి ॥మా॥



మీరు పైకిలేచిరండోయి జనులార । అంటులేదని
పించుకొండి॥ మీజాతికొరకు మహనీయులొస్తున్నారు ।
మేలుకొమ్మని మిమ్ము లేపుచునుయున్నారు । మీకొరకు
మేముద్భవించినామన్నారు । వారిజ్ఞానముమిమ్ము నేర్పు
కొమ్మన్నారు । మీసేవవారు చేస్తుంటిమనియన్నారు ।
లేవదీసిన మీరులేవకుంటిరి । చెంతకు రమ్మనిన చేరలేకుం
టిరి । దోషములు యికను తొలగించలేకుంటిరి । ఆల
సింపక మీరు ఆకల్లుమానండి ॥మా॥

మీదోషములు దిద్దుకొండోయి జనురార । మను
ష్యులై మెలగవలెనండి॥ పరువు మర్యాదలు పోదోలుకు
న్నారు । కూడుగుడ్డలేక . కూలుచుయున్నారు । కొంపలే
అమ్ముకొని పాలేరులైనారు । ధనికులకు దాసులై కొట్టుపా
లైనారు । యీబానిసత్వము యిక మిమ్ము విడువదు ।
విడచినను పదుగురిలో మెలగలేకుందురు । మెలగినను
మనుష్యులని పించుకొనకుందురు । ఎంతకాలము మీరు
వెలివేయబడుదురు । ఇకనైన మేలుకొని కల్లుసారాయిలు
మానుకొనిహక్కులు గోరు కొండింకను ॥మా॥

న్యాయధర్మము గోరుకొండోయి జనులారా । అంద
రొకటంచు చెప్పండి॥ ఇటులఎంత కాల మెడిగలుండాలంట ॥
ఊరికామడ దూరమెందుకుండాలంట । ఈ బానిసబ్రతుకు
ఎన్నాళ్లు మనకంట । మన కెప్పుడొస్తాది మనహక్కు, మన
కంట । మాలమాలనిగోల కెప్పుడిక విడుదలట । మన
కల్లు సారాయిమందు మానాలంట । మానుకున్నామన్ని
వెల్లడించాలంట।యిటులమీసభలలో ఎంచుకోవాలంట॥

హక్కు మాకేల లేదనరోయిజనులార । అందరును
గూడియడుగండి । బావిలో చెరువులో బహిరంగ స్థల
ములలో । రైలుపడవలయందు రహదారులందును । సభ
లలో సంతలో మందిరములందున । బాహాటముగ చోటు
చూపుడని చాటండి । మీతోటినరులమని మహిమీద
చాటండి । మమ్ముద్ధరించండి । మామాటెతలపండి । మా
సంఘములు వెల్లడించమని కోరండి । కోరిమీరు కల్లు
చెడ్డదని మానండి ॥మా॥



ఎంతకాలము కల్లు మీకోయి జనులార । అంత
కాలము మొద్దితనము ॥ కల్లుసారాయిలు నల్లమందుచుట్ట।
మద్దత్తు గంజాయి యికనైన మానుకొని । పదిమందిలో
మీరు మనుష్యులనిపించండి । పెద్దలని బిరుదులు పారదో
లుకొండి । ఒకటైయుండండి హక్కులనుకోరండి । కోర్టు
లందున డబ్బుకూలబోయొద్దండి । పంతములుమాని యిక
పశువుగని యుండండి ॥మా॥

కల్లుమానితె మోక్షముందోయి జనులారా । క
నుల విప్పిగాంచరండి॥ పూర్వీకులడబ్బంత పాడుపర్చేశావు।
గొంతమ్మపండగే యనికొంత ఇచ్చావు । శ్యామలాంబ
కొంత సంబరను చేస్తావు । మరిడిమహాలక్ష్మియని మరి
కొంతయిస్తావు । రాళ్లు, రప్పలు బెట్టిరాముడని యంటావు ।
వీరి వారికిలొట్లు వినయముతో నిస్తావు । వాల వాలంచును
కల్లువారేస్తావు । పోలయ్యంటె, కాదు పోలిగాణ్ణంటావు ॥

ఆయంటు మానమని యనరోయిజనులారా । ఐక
మత్యమెజూపహారుడీ॥ ఇటువంటికల్మషము ఇపుడు మానా

లంటె । మొదటకల్లుచుట్ట మానుకోవాలంట । అప్పటితో
మిన్నుమ్ములను అంటుకుంటారంట । దేవతల వెంట్రుకలు
మానివెయ్యాలంట । మీకున్నడబ్బును మిగిలించవలెనం
ట । చందాలుచేసియిక సంఘములు పెట్టండి । బీదలందరి
కొరకు బడులు నెలకొల్పండి । దేశములో మనుష్యులని
దెల్పవలె మీరండి। కల్లుమాటమరచి కూడియుండాలండి॥

ఈసేవనిక మానుకోండోయిజనులారా । బానిసల
మనిపించకండి । కాయకూరలుదెచ్చి కానుకగనిస్తారు ।
పంటపండించుకొని పోషించుచుందురు । పాలుపెరుగులు
నెయ్యి ప్రేమతోనిస్తురు । ఈతనువువారికే అర్పించుచుం
దురు । ఎంతచేసినమిమ్ము వెట్టివాళ్ళందురు । చచ్చిచెడి
యేడాదికొక గోనెదెత్తురు । ఆఖరుకు పుల్లెలుగు మండ
గెంజందురు। యీబానిసత్వమె యికవిడువకుందురు ।యీ
సేవవల్లనే ఇటుల మీరుందురు ॥మా॥

డబ్బువ్యయపర్చుకొనకండోయి జనులారా । వంటి
శుభ్రితఎరుగరండీ । కొంతడబ్బునుదెచ్చి కల్లుకేపెడతారు।



వంటిమీదనుగుడ్డవేసుకొనియెరుగరు । గంజిమంతే చేత
ఘనమనియంటారు । ఆమయిలగోచిమె అందమని యం
టారు । తల వెంట్రుకలు పెద్దదుబ్బువలె పెడతారు ।
జునపాలనిజూలు•తలకెల్లపెడతారు । కొనజంపు చెవియం
దు గొప్పగాయుంచేరు । పాడిండ్లలో మనముపడి చావ
ంటారు । తెల్లబట్టలు వేసుకుంటె తప్పంటారు ।నిర్భాగ్య
తను ఎపుడు విడువకను యుంటారు ॥మా॥

మనచెడ్డపేర్లు మార్చండోయి జనులారా । మంచి
నడతలునేర్చుకోండి । పోలడని । పెంటడని । దోమడని ।
ఈగడని । తుక్కడని । ఎరకోడని । మాలిగడు । బుచ్చిగ
డు । మల్లిగడు । పాతిగడు । సిద్దడని । దక్కడని గొయ్య
డని । బుంగడని । దాలిగడు । గురివిగడు । అబ్బిగడు ।
తౌటిగడు । దుంగడని । దుక్కడని । సింగడని । చెంచడని
చెప్పరాని పేర్లుచెప్పుకొని తిరిగెదరు ॥మా॥

ఏడుకోట్లొకమై రండోయిజనులారా । ఏకమైమా
కు-గోరండి । పంటిపుడకలు మనము పట్టుకొచ్చివ్వాలి ।

ధాన్యపు రాసులను దంచిమనమివ్వాలి । పొలములో ప
ట పండించిమనమివ్వాలి।బుట్టతట్టలు అల్లి।బజారుకివ్వాలి
గోవులను పెంచుటకు గడ్డిమనమివ్వాలి । వంటకొరకున
మనము వంటచెరుకివ్వాలి । పండ్లుఫలములు తెచ్చి ప్రేమ
తోనివ్వాలి । వనములందున వనంత్రములు మనమివ్వాలి
వట్టివేరులచాపలల్లి మనమివ్వాలి । అన్నిటికి మనమెల్లో
ఆధారమైతిమి ॥మా॥

కల్లుకొరకాశమానంథోయి జనులారా । కడవార
మనిపించకండి । మహానాటివారమని మనకుపేరుందండి ।
నాల్గు జాతులకెల్ల నాధారమెమనము । పాదరక్షలు మన
ము ప్రేమతోనివ్వాలి । యుత్సవములందు మనడప్పువా
యించాలి । వానలకు గొడుగులె అల్లిమనమివ్వాలి। శుభ
కార్యములయందు చాపల్లివ్వాలి । పనిముట్లవలె మనల
పట్టిపీకెదరండి । అవసరమె యున్నచో అందరొకటంటారు
అవసరమె లేనప్పుడంటరా దంటారు ॥మా।

జాతిభేదములేదు మనకోయిజనులారా । జీవితము
శుద్ధిపర్చండి॥ జన్మమున జాతిభేదములేదు నమ్మండి । నీచ



మైనపనులు విడుచుకొమ్మంటిని । మాటనమ్మిన మోక్ష
ముందియనుకొంటిని । హృదయతాపముచేత చెప్పుకొను
చుంటిని । వాసిగను కం బాలపేటలో బుట్టితి ।ఒప్పుగా ఆ
నంద నికేతనంబనెడు।ఆశ్రమంబునసేను వసియించుచుంటిని
రంగస్వామిని మిమ్ము వేడుకొనుచుంటిని త్వరితముగ మేలు
కొనిమూను కొమ్మంటిని ॥మా॥

3 సిరిసిరిమువ్వ వరుస.

నీతోడిమనుసులే సూసో ఆదిమాంధ్రుండ । అల్ల
పక్కమనినవ్వారో ఆదిమాంధ్రుండ॥ దానిమూలమేటో
సూడుమిరో ఆదిమాంధ్రుండ॥

నీదుండగంబు పనికెల్లో ఆదిమాంధ్రుండ । వారు
ముండి పోవుచున్నారురో । ఆదిమాంధ్రుండ । పందువంటి
కులము జెరిపేవురో ఆదిమాంధ్రుండ॥

కొడుకు పెళ్ళిజేసెవురో కొంపలెల్లమ్మిపెద్దకోడిమా
డనుగోసెవురో ఆదిమాంధ్రుండ । దానివుసురుపోకున్నవు
రో ఆదిమాంధ్రుండ ॥

ధాన్యపు రాసులను దంచిమనమివ్వాలి । పొలములో పంట పండించిమనమివ్వాలి।బుట్టతట్టలు అల్లి,బజారుకివ్వాలి గోవులను పెంచుటకు గడ్డిమనమివ్వాలి । వంటకొరకును మనము వంటచెరుకివ్వాలి । పండ్లుఫలములు తెచ్చి ప్రేమతోనివ్వాలి । వనములందున వనంత్రములు మనమివ్వాలి వట్టివేరులచాపలల్లి మనమివ్వాలి । అన్నిటికి మనమెల్లరో ఆధారమైతిమి ॥మా॥

కల్లుకొరకాశమానంకోయి జనులారా । కడవారమనిపించకండి । మహానాటివారమని మనకుపేరుందండి । నాల్గు జాతులకెల్ల నాధారమెమనము । పాదరక్షలు మనము ప్రేమతోనివ్వాలి । యుత్సవములందు మనడప్పువాయించాలి । వానలకు గొడుగులె అల్లిమనమివ్వాలి। శుభకార్యములయందు చాపల్లివ్వాలి । పనిముట్లవలె మనల పట్టిపీకెదరండి । అవసరమె యున్నచో అందరొకటంటారు అవసరమె లేనప్పుడంటరా దంటారు ॥మా।

జాతిభేదములేదు మనకోయిజనులారా । జీవితము శుద్ధిపర్చండి॥ జన్మమున జాతిభేదములేదు నమ్మండి । నీచ



మైపనులు విడుచుకొమ్మంటిని । మాటనమ్మిన మోక్షముందియనుకొంటిని । హృదయతాపముచేత చెప్పుకొనుచుంటిని । వాసిగను కంబాలపేటలో బుట్టితి ।ఒప్పుగా ఆనంద నికేతనంబనెడు।ఆశ్రమంబుననేను వసియించుచుంటిని రంగస్వామిని మిమ్ము వేడుకొనుచుంటిని త్వరితముగ మేలు కొనిమాను కొమ్మంటిని ॥మా॥

3 సిరిసిరిమువ్వ వరుస.

నీతోడిమనుసులే సూసో ఆదిమాంధ్రుండ । అల్ల పక్కమనినవ్వారో ఆదిమాంధ్రుండ॥ దానిమూలమేటో సూడుమిరో ఆదిమాంధ్రుండ॥

నీదుండగంబు పనికెల్లో ఆదిమాంధ్రుండ । వారుమండి పోవుచున్నారురో । ఆదిమాంధ్రుండ । పందువంటి కులము జెరిపేవురో ఆదిమాంధ్రుండ॥

కొడుకు పెళ్ళిజేసెవురో కొంపలెల్లమ్మిపెద్దకోడిదూడనుగోసెవురో ఆదిమాంధ్రుండ । దానివుసురుపోకున్నవురో ఆదిమాంధ్రుండ ॥

అయిదు రోజులు జేసెవురో మాయదారి పెళ్ళి ఐదేటపోతుల నరికేవురో అందమనిచెప్పి। బలెని పంది పిల్లను జంపెవురో పంతం బూని॥

ఆమాయదారి అలివేణోమనైనపోను।దాని కోడి పుంజు బలియేటో పాడుపెండ్లియేటో ఆముట్టికుండ్ల సరదేటో మాయపెండ్లెటో॥

ఇంటశవముపోతేనో ఏచింతలేక। యాగూనకల్లు దెచ్చావో యాలపాటాడి.। దూపంబువేసి పంచావో పెద్దలందరికి॥

ఆరేండ్లప్రాయమునులో పసిబిడ్డకెల్ల। ఆకల్లునేరిపించెవురో పాలపిల్లలకు। ఆచుట్టమప్పివేసివురో సిగ్గింతలేకం॥

ఆబాలప్రాయములోఆదిమాంధ్రింపు।విద్యలేకచపెవురోఅదిమాంధ్రుండ।ఆబానిసత్వమునుదానికాశపడ్డావా

ఆవోంటిస్నానమేనీకో అదిమాంధ్రుండ। అతినీచమైపోయిందా ఆదిమాంధ్రుండ। ఆమైలగుడ్డే నీకుఅందమయ్యిందా॥



ఆచెవిచుట్ట మైలగోచె। అందమయ్యిందా। ఆచెడ్డకంపు దుబ్బుతలె అందమయ్యిందా। ఆగోమాంసమే నీకు గోటుగావుందా॥

ఆయింటిచుట్టు పందిపెంటే అందమయ్యిందా। ఆయింటిముందు రొచ్చుగుంటే యింపుగావుందా। ఆయటకమీాద తోరణమె అందమయ్యిందా॥

ఈహైన్యంబు గనలేకో ఆదిమాంధ్రుండ। మన కలిమిపారిపోయిందో ఆదిమాంధ్రుండ। మనకూడు కొరతసెసిందో ఆదిమాంధ్రుండ॥

ఆనీచమైన కల్లొచ్చో ఆదిమాంధ్రుండ। మననీతి జెరచజొచ్చిందో ఆదిమాంధ్రుండ దానిమహిమ జూపిపోతుందో ఆదిమాంధ్రుండ॥

ఆసారాయిమాంసంబో ఆదిమాంధ్రుండ। దాని త్రాగి. జెరచుకున్నవురో వన్నెకలనీతి। దానివిడుచుకొన్నయున్నదిరో తిన్నని బ్రతుకు॥

(౮ ఓరంద కాడ బంగారిమామ వరుస)

పరమేశ్వరుడయ్యగాడ । పరమేశ్వరు డమ్మగాద । పరమతమని పల్కుటేలరా । ఓమాలలారా । పందలై పరమతము నొందితిరా ॥ప॥

సంఘమందు స్నేహభావము । చంపినారో స్నేహ గాక శౌర్యమున్న మాట చెరతిరా । ఓమాలలారా । సంఘమిడిచి సంకరైనారా ॥ప॥

మనశుద్ధిలేక మతము।పాడుమతమని మంటగలిపి । మాయదారిమతము నొందితిరా। ఓమాలారా పాడుబుద్ధి బాపకున్నారా ॥ప॥

మంచిమంచి మాటలేయని। మంచినీళ్ళుజల్లుకొని। ముక్తిమార్గము మరచిపోయారా । ఓమాలలార । మల్లు గుడ్డల కాశపడ్డారా ॥ప॥

మాయదారి మతముజూచి మురిసిమనసు పాడు జేసి । కానిజాతియె కోరుకొన్నారాఓమాలలార । జాతి లేక కూలుచున్నారా ॥ప॥



ఇంగిలీషుకె ఆశజెంది । బానిసలై భ్రమలుజెంది। బ్రతుకు తెరువులేకజెడినారా । ఓమాలరార మనమతమె మంటగలిపితిరా ॥ప॥

మనమతమె రోతపుట్టెన? । మంచినీళ్ళ మతమె మధురము? । మాయమాటలె మోసగించేనా । ఓమాల లార, మోసమెబంది మూర్ఛనొందితిరా ॥ప॥

సరకులవలె మిమ్మునెంచు । పాదిరీలవర్తకంబు । సాగుటైన గానకున్నారా । ఓమాలలార సహోదరుల మాటమరచితిరా ॥ప॥

ఊరఊర మతముజూసి। ఉరకెలతిభ్రమలు జెంది । వారిగోటున కాశజెందితిరా । ఓమాలలార బానిసలై తిరు గనెంచితిరా ॥ప॥

(౯ ఓరోరి బండివాడ వరుస)

ఓరోరి పంచముడ । నిద్దుర వద్దులేరా।మద్యమాం సమారగించె । ముద్దులతో వద్దనరా ॥ఓ॥

గొంతమ్మపండగని । గొర్రెబర్రెగోసినావా। ఎంత ఘోరమెంచవేర । ఏడ్చుచున్నదయ్యొ వినరా ॥ఓ॥

పోలేరమ్మకు పెద్దదున్నపోతు గోసినావు । నీకు నా
గతేయని । ఏడ్చుచున్నదయ్యో వినరా ॥ఓ॥

ఊరువెలుపలున్న । వేపలమ్మోరని । ఇంచుకైన
పాపమనక । కోడిపుంజుల గోయుదువా ॥ఓ॥

సంతానహీనుడవై శ్యామలాంబను మ్రొక్కి ।
బిడ్డవలె బెంచుకొన్న । కోడిదూడను గోసినావా ॥ఓ॥

బుద్ధిలేద మట్టిగోడకు । బొట్టుబెట్టివేడెదవు । పట్టు
బట్టలు మనుపుబెట్టిన । కట్టుకొనున జుట్టుకొనున ॥ఓ॥

కల్లుత్రాగి జబ్బులుబెంచి । కాని పనులెల్లజేసి ।
పొంగులమ్మపట్టినదంచు పందిపిల్లను నరికెదవా ॥ఓ॥

చల్లఘటమని కుండెను । చలిఅంబలి కావడికోళ్లు ।
వాలావాలంచు నిచ్చిన । మట్టిబొమ్మలు ముక్తియిచ్చున ॥ఓ

(ఈ ఏతీరుగననుదయ జూచెదవో వరుస)

మాలదాసరుల పాలబడితివా మూఢబుద్ధి నేర్చితివా
కూలివల్లకూర్చిన ధనమెల్లను కొల్లగ నీవిచ్చితివా ॥మా॥



మాలమాదిగల కెల్లగురువులని, నెగడుచునుండుట
గనవా । మూలమూలలను దాచినధనమె, మూటగట్టి యి
చ్చితివా ॥మా॥

చావునుగోరెడువారినిజూచి స తనమొండితివటరా ।
నీచపుపనులను నేర్పినవారలు, నీకుగురువులగునటరా ॥మా॥

గొడ్డుమాంసము గూనెడుకల్లును నేర్పినదే యీ
గురువులురా । జ్ఞానమునేర్పెడి గురువులైతే ఈదురవస్థలు
మనకేటికిరా ॥మా॥

రాళ్లురప్పలకు మ్రొక్కుటనేర్పి, డబ్బుహరించెడి
గురువులురా । పోలేరమ్మకు కోడిపుంజులను, గోయుమ
న్నదీ గురువులేరా ॥మా॥

మాయమందులే యిచ్చిరోగములు, దెచ్చినదే
ఈగురువులురా । చచ్చేవరకును డబ్బువుచ్చుకొని చెరుపు
చునుండెడి గురువులురా ॥మా॥

పాపకర్మముల కల్పించియు ధనమెల్లయు దీసెడి
దీగురువులురా ॥మా॥

(౭ ఏదిరలక్ష్మణ ఏదిరనాసీత వరుస)

పంచమసోదర । నీపాలిమృత్యువై । పాపమొం
దించినదీ, పాడుకల్లిదేరా ॥పం॥

పాపపురోగములు, పెంచేది కల్లేరా । కాలమృత్యు
వెయని, గాంచవదేలర ॥పం॥

రవ్వంతలోనెపొగరు, రప్పించుచుండినీదు । కొంప్ల
మూసికారాగృహమున కంపురా ॥పం॥

కల్లు గుండెకు ముల్లు, వంటిది సోదర । ఇల్లువాకిలి
నమ్మిం. ఏడ్పించునురా ॥పం॥

గొప్పవానిగగల్లు, నిన్నెట్లుజేయురా । తప్పకచిప్ప
ముంత చేతికి ఇచ్చురా ।పం॥

మద్యపానీయమె, మాంద్యమ్మ ముప్పురా
రక్తమెల్లయు జెరచి, శక్తినడంచురా ॥పం॥

కీటకశవములతో, నిండికల్లుండురా । క్షణముల్లో
వళ్ళుచెరచి, క్షయరోగమిచ్చురా ॥పం॥

రొమ్మునజబ్బులచేత, రోగమెపెంచురా । కాళ్ళు
ఉబ్బులబెంచి, కాటిపాలేయురా ॥పం॥



(౮ నల్లదొరతనము వరుస)

ప. ఇకవీడకున్నారేమయ్యా, బాబుఇకవీడ కున్నా
రేమయ్యా

అ. ఈపాడుమూఢా దూరాచారామైన పనుల ॥ని॥

కులము పాడుచేయ, కోరుచుందురెగాని । కులము
నుద్ధరించబోరు - కులభావమేమొ దెలియలేరు - కులపెద్దల
మని తిరుగుతారు - బొట్టబేరాల పెద్దలంటారు - ధర్మ
తగువులకు ధాతలంటారు - లంచములవల్ల కొంపముంచేరు
పెంచికలహాలు కోర్టులెక్కేరు - చేతకాసులేకుండజేసేరు
చివరకిల్లువాకిలగూడ గుల్లజేసేసేరు ॥ఇ॥

పిల్లబేరమునాడు, పోతితాడికల్లు, పట్టందెపెండ్లి
చేయ్యబోరు - సరుకులేని సంతోషమేటంద్రు - సరుకుఉం
టచాలని సంతసింత్రు - సారాబుడ్డైతె మరిసంతసింత్రు -
గొప్పవారంచు మరిగౌరవింతురి - కోళ్ళగోసిపెట్టుటెగొప్ప
నంద్రు - పిల్లగుణమెక్కింత దలచబోరు - కడకు ఇల్లువా
కిలగూడ గుల్లజేసేసేరు ॥ఇ॥

శుభకార్యములయందు - సూకరములజంప - సుం
త్రైన పాపమనుకోరు - నీచమైనపనికి లోబడతారు - నిత్య
మిాజన్మమని నమ్ముతారు - చీమ రక్తాల కిష్టమొందేరు-
పందిప్రేగులకు బ్రిములుజెందేరు - దానిఆహారమే దలచ
బోరు - తింటెరోగమేమొ తెలియలేరు - రోగమొస్తె బాధ
జెందుతారు - బాధపడినగాని మానుకోరు ఇట్టిమూఢా
చారం పారదోలరేల ॥ఇ॥

శుద్ధిబుద్ధినేర్చి- శూరులవలెయున్న - సర్వేశ్వరుడే
జూచునండి - ధర్మమార్గము దప్పవద్దండి- మాంసహారంబు
ముందుమానండి - దీనివల్ల పాపమున్నదండి - ముక్తిమా
ర్గమె కావలెనునుండి - వళ్లునీచమని యెంచుకోండి - పాప
ములుజేసి పెంచవద్దండి - ముందుకు శిక్షలేకపోదండి - ప్రా
ణమంతఒకటెగాదటండి - బాధ మనకు వాటికొకటేనండి-
దేవుడంత నిండియుండునండి - బాబు పాడుజీవహింస
పనికిరాదనండి ॥ఇ॥



కూలిడబ్బులుదెచ్చి! కూటికిలేకుండ -కల్లుసారాలు
త్రాగేరు- గంజిలేక పిల్లలనుజంపేరు - కొంపలేకుండ గోల
బెట్టేరు - ఊరిలో అప్పులెల్లజేసేరు - పరువుమర్యాదలను
మెరుగలేరు - కల్లులేకుంటె తాపమొందేరు॥ కోరికూడు
గుడ్డలేక కూలిపోవుచుంద్రు ॥ఇ॥

కల్లుత్రాగినపుడు కష్టాలెలేవని - కళ్లుమూసుకు
త్రాగుతారు - ముష్టివానిగ జేయించుతీరు - దానినష్ట
మేదో దెలియలేరు - దానిమహిమ నాలోచించబోరు -
దానిబానిసై పోవుచుండేరు - ఆలి పిల్లజెల్లలను మరచేరు -
రక్తమెల్ల నాశనమయ్యితీరు - నరములను పాడుజేయునను
కోరు॥ ఇట్లు కష్టకాలములెన్నో - మనకెగలిగితీరు ॥ఇ॥

అన్నమన్నతినక - ఆలిపుస్తులుగూడ అమ్మించు
నీకల్లుముంత-గిన్నెచెంబైన అమ్మించునుకొంత-కట్టుబట్టల
నమ్మినంత - కొంపతాకట్టెబెట్టాలకొంత - అప్పులావల్ల
జీవాల్లసంత - దీన్నిత్రాగినవెనుక మరికొంత - వళ్లుపాగ
రెత్తియుండు మరింత - వెనుక చెరసాలకాపురముంటె॥యీ

ముంతకల్లువల్ల అంతనశించును ॥ఇ॥

దేశమంత ఒక్కదేవుడై పాలించి దివ్యమైన సుఖమిచ్చాను - అన్నిగలిగున్నవి మనకుచూడు - ఇట్టిసుఖమిచ్చువారెవరులేరు - ఒకరినడుగ బనిలేదయ్యామీారు - మనగోడునాలోచించబోరు-ముట్టుకుంటెముక్తిరాదు-వారు మనవంటిమనుష్యులెవారు - ముట్టుటెందుకు మనము ॥ఇ॥

అంటరాని వాళ్ళటంటు గెంటుచుంటె వెంటనుంటవేల - వారిగుట్టు నీకుదెలియదేల - ముట్టుకుంటె స్వర్గముదువేల - వారిగుళ్ళగొప్పవంచువేల - పశువుకత్తైల గుళ్ళందమేల - వారిమూఢాచారములు మనకేల॥ వారిఅండ నెంతకాల ముండ ముక్తిలేదు. ॥ఇ॥

ఏడుకోట్లజనము ఏమయ్యిపోయామొ ఇంచుకైనాలోచించండి - మనజ్జాతిభేదము మానుకొండి-మనలోను అంటుబీయరండి - అన్నదమ్ములమైయుందమండి - అవును వాక్కులెన్నో వున్నవండి - సుఖమువున్నది కలసియుండండి మనకు ఐకమత్యములేకె - అణుగుబడిపోయాము ॥ఇ॥

 23520

మాలవైష్ణవులెల్ల మాడ్చిచంపుచునుండ మర్యాదయనుకొందురేల - దానిమూలమేటొ తలచరేల - మన కంటెగొప్పె యందురేల - వారికాళ్లకు మొక్కుదురేల - మనమంటె వారికి అంటుచాల - తిండిగూడ మానుకొందురేల - మనకూడు వారికిచేదుయేల॥ మనవల్ల బ్రతికి మనలనెల్ల అణగుచుంతురి ॥ఇ॥

శవము పోయిన శేరుబియ్యముదెచ్చి. శిరసుదగ్గర నుంచుతాడు - సేరుముంతెడు కల్లుకుపీకుతాడు - కొబ్బరికాయరటి పండ్లిమ్మంటాడు - కుండెడు కుంభముతీసుకురమ్మంటాడు - కొత్త కోడిపుంజు గోయమంటాడు - శవముపేరాను వడ్డించుతాడు- డబ్బుకుమంచినీళ్లను జల్లుతాడు-శవముసాగనిచ్చిన వెనుకచూడు- రూకలిమ్మనినిను పీకుతాడు॥ బాబుముందీ నుంది నాకుపండగని పోతాడు ॥ఇ॥

పెద్దలదినమని పెద్దపందినిగోసి సగమివ్వమనిచంపుతాడు-కోడిపుంజు కూరదెమ్మంటాడు-గోవుమాంసామెకావాలంటాడు - నాన జీవులజంపమంటాడు -పిండమునికా

R.. 63

ష్టమునయుంచుతాఁడు - ఒక్కముద్దచొప్పున పంచుతాఁడు-
నారు చెప్పపనులు చేయంటారు -॥ అయ్యొ ఇట్టికర్ముల
కెల్ల ఇల్లుగుల్లజెస్తారు ॥౩॥

శవదహన భూమిలో శ్వపచులవలె దిండి దినమని
బోధించుతాఁడు - తిథినిజూచిడబ్బునులాగుతాఁడు- జ్వరమేను
కలిగిన జడిపిస్తాఁడు - చేతపొడి ఎవరోచేసారంటాఁడు- పాతి
రూపాయలె కర్చంటాఁడు - నేల అలికించి ముగ్గెట్టుతాఁడు
పెయ్యదూడ బహుమతి కోరుతాఁడు - ఇవ్వనంటె పేచీ
పెంచుతాఁడు - నమ్మేటట్టు బోధసల్పుతాఁడు - ఇవ్వనంటే
పేచీపెంచుతాఁడు- వానికనుమానమె పెంచుతాఁడు-బౌబుసం
ఘుమందుఝుట్లు చంపుదుఃశ్రీవైష్ణవులు ॥౩॥

23520

సంపూర్ణము.

శ్రీఆంజనేయ ముద్రాక్షర శాలయందు ముద్రితము
రాజమండ్రి.

వెలయువారు—

జా. లా. రంగస్వామి.

కంబాల పేట,

రాజమండ్రి.